క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ వేహోజీనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా కొండమల్లేపల్లి, చందంపేట, నేరెడుగొమ్ము, చింతపల్లి, గుర్రంపోడు మండలాలకు విదుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని శిల్గాపురం ఉప సర్పంచ్ పల్లెబోయిన కోటయ్య మాతృమూర్తి పల్లెబోయిన సూరమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ వారి ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్ రమణముత్తయ్య, నాయకులు బాబురావు నాయక్, సత్యనారాయణ, వెంకటయ్య, సందీప్, నర్సింహాచారి, శ్రీను, సత్యనారాయణ, నర్సింహా పాల్గొన్నారు.

గడపగడపకు ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి ప్రచారం

హాలియా : మండలంలోని కుపాసిపల్లి గ్రామంలో శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి సైదయ్య(జగన్) గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాన్ని స్థాపించాలని అందుకు టార్చిలైట్ గుర్తుకు ఓటేసి ప్రజలు గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకురాలు మామిడి సత్యవతి, మండల కన్వీనర్ రవి మహారాజ్, కోకన్వీనర్ శివ(రాము), గ్రామ కమిటీ సభ్యులు రాజు, వంశీ, సుభాష్, శివ శంకర్ పాల్గొన్నారు.


కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

త్రిపురారం : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ అనుముల పాండమ్మ అన్నారు. శుక్రవారం నాగార్జున సాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పిస్తూ ఓటర్లను కాంగ్రెస్‌కు ఓటు వేయాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్ రెడ్డి, అలంపల్లి జానయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మాదిగ హక్కుల దండోరా మద్దతు

మిర్యాలగూడ : అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరతూ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మొండికత్తి లింగన్న తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ యువనాయకుడు నల్లమోతు సిద్ధార్థతో కలిసి మాట్లాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, యాదయ్య, శ్రీను, ఆనంద్, సాయిలు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు


మాట్లాడుతున్న ఎస్ఐ అజ్మీరా రమేష్

పెద్దవూర : చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివితే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చునని ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు కనిపించినా, ఎవరైనా వేధింపులకు గురి చేసినా 100కు కాల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్ఎం రాము, ఏ.శైలజ, రాంమోహన్, కర్ణాకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో నియోజకవర్గ అభివృద్ధి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బీఆర్ఎస్‌తోనే నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బొల్లేపల్లి రమణరాజు అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్‌కు మద్దతుగా ఆయన శుక్రవారం రాజవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలేపల్లి సైదమ్మఅంజి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సత్యం, నాయకులు మల్లయ్య, పుల్లారాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి

● మిర్యాలగూడ అభ్యర్థి భాస్కర్‌రావు


మిర్యాలగూడ పట్టణంలో ముస్లింలను ఓటు వేయాలని కోరుతున్న భాస్కర్‌రావు

మిర్యాలగూడ : సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ముస్లిం, మైనార్టీల సంక్షేమాభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామచంద్రగూడెం, సీతారాంపురం, షాబునగర్ తదితర ప్రాంతాల్లోని మసీదు ప్రాంగణాలకు వెళ్లి ముస్లిం, మైనార్టీలను కలిసి ప్రభుత్వ పథకాలను వివరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత అన్ని మతాల ప్రజలు సామరస్యంతో జీవనం సాగిస్తున్నారన్నారు. మైనార్టీ విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. అదేవిధంగా షాదీముబారక్ పథకం ద్వారా మైనార్టీ ఆడబిడ్డలకు వివాహ సమయంలో ఆర్థికంగా చేయూతనందించడం జరుగుతుందన్నారు. ముస్లిం, మైనార్టీలకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అమరేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, ఖాజా మోయినొద్దీన్, మదార్‌బాబా, జొన్నలగడ్డ రంగారెడ్డి, మోసిన్‌అలీ, కరీం, మగ్దుంపాషా, మత పెద్దలు పాషా, అహ్మద్ చావుష్, ఇమ్రాన్, ముఫ్తీ అక్రమ్ పాల్గొన్నారు.

ప్రార్థనా స్థలాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ముస్లిం, మైనార్టీల ప్రార్థనా స్థలాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడంతోపాటు ప్రతీ ఏడాది రంజాన్ కానుకలు అందిస్తున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు తనయులు నల్లమోతు చైతన్య, సిద్ధార్థలు అన్నారు. శుక్రవారం పట్టణంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పలు మసీదుల్లో ముస్లిం, మైనార్టీలను కలిసి ప్రచారం నిర్వహించారు. పట్టణంలో రూ.35.10లక్షలతో ఈద్గాలు, మసీదులు, ఖబరస్తాన్ ప్రహరీల మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు.


మిర్యాలగూడ : ముస్లిం ప్రార్థన స్థలాల వద్ద ప్రచారం చేస్తున్న నల్లమోతు సిద్ధార్థ

భాస్కర్‌రావును గెలిపించాలని సతీమణి ప్రచారం

భాస్కర్‌రావును గెలిపించాలని సతీమణి ప్రచారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని ఆయన సతీమణి జయ ఎన్నికల ప్రచారం చేశారు. శుక్రవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు, సీతారాంపురం కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మొదట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా వార్డులకు వెళ్లి ఓటర్లను కలుసుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను వివరించి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముగ్ధంపాషా, కౌన్సిలర్లు మలగం రమేష్, చీదళ్ల సత్యవేణి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ప్రచారం చేస్తున్న భాస్కర్‌రావు సతీమణి జయ

బీఆర్ఎస్‌లో చేరిక

ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు సామ వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతురాజు ప్రవీణ్‌కుమార్‌లు శుక్రవారం కాంగ్రెస్‌ను వీడి భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి భాస్కర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, పోకల రాజు, భిక్షంగౌడ్, సుందర్, సామ చినవెంకన్న తదితరులు ఉన్నారు.

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

● బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్

హాలియా : ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం, కాశీవారిగూడెం, యాచారం, అన్నారం, ముక్కమాల, మారేపల్లి, కుపాసిపల్లి, కేకే కాల్వ, పులిమామిడి, మార్లగడ్డగూడెం, బంటువారిగూడెం, శ్రీనాథపురం, చింతగూడెం, రామడుగు, పాలెం గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రికార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి భగత్ మాట్లాడుతూ రెండు సార్లు గులాబీ పార్టీకి అధికారం ఇస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారన్నారు. డబ్బు సంచులతో, మద్యం బాటిళ్లతో వచ్చి సంతలో పశువులాగా కొనే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, అనుముల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఉన్నారు.

సతీమణి ప్రచారం

నిడమనూరు : మండల కేంద్రంలో నోముల భగత్ తరుపున ఆయన సతీమని నోముల భవాని ఎన్నికల ప్రాచరం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో నోముల భగత్‌ను గెలిపించాలన్నారు.


హాలియా : కుపాసిపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి భగత్

బీఆర్ఎస్‌లో చేరిక

పెద్దవూర : మండలంలోని పెద్దగూడెం, కోమటికుంటతండాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి శుక్రవారం హాలియాలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే బీఆర్ఎస్ జెండాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రవినాయక్, సర్పంచ్‌లు మల్లారెడ్డి, శంకర్‌నాయక్, సక్రునాయక్, రవి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, మోహన్, ధాకు, చందు, శివ, శ్రీను, గ్రావణ్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.


పెద్దవూర : గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న భగత్


నిడమనూరు : కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న భగత్ సతీమణి భవాని

నిత్యం ప్రజల మధ్యే ఉంటా


మిర్యాలగూడ : ర్యాలీగా వస్తున్న సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డిని సన్మానిస్తున్న కార్యకర్తలు

మిర్యాలగూడ : నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యలే పరిష్కారంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే ఆదరించి అసెంబ్లీకి పంపాలని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యానగర్, సుందర్‌నగర్, బాపూజీనగర్, ముత్తిరెడ్డికుంట, రెడ్డికాలనీ, వినోభనగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఎదురొచ్చి హారతులు, పూలదండలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నానని, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ప్రజలు ఆలోచిస్తున్నారని ఎన్నికల్లో సునామీలా తీర్పు రాబోతుందన్నారు. తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థి అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నాడని విమర్శించారు. సేవ ముసుగులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. ధన బలం ముందు ప్రజాబలం గెలుస్తుందని చెప్పారు. తన గెలుపును ఎవరూ ఆపలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచించి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తానని ప్రభుత్వ మెడలు వంచి నియోజకవర్గ అభివృద్ధికి కోసం పాటుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బావండ్ల పాండు, మగారెడ్డి, పరుశురాములు, వరలక్ష్మీ, పాపారావు, వెంకటరమణారెడ్డి, పాషా పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల ప్రచారం

సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి సతీమణి జూలకంటి సుజాత శుక్రవారం ఇంటింటికి వెళ్లి రంగారెడ్డిని గెలిపించాలని విస్తృత ప్రచారం చేశారు. పట్టణంలోని 42, 43వ వార్డుల్లో వందలాది మంది మహిళలతో కలిసి ప్రచారం చేశారు. ప్రజల కోసం మంచి నాయకున్ని ఎన్నికల్లో ఓటేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా రంగారెడ్డి తనయుడు సుందర్ పట్టణంలోని ముస్లింలను కలిసి ఓటు అభ్యర్థించారు. శుక్రవారం పట్టణంలోని ఆయా మసీదుల వద్ద ముస్లింలను కలిసి విస్తృత ప్రచారం చేశారు. ముస్లింల సంక్షేమ కోసం నిరంతరం శ్రమిస్తున్నారని రంగారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. ముస్లిం సమాజం రంగారెడ్డికి అండగా నిలిచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గోవర్ధని, అరుణ, పూలమ్మ, వీరాచారి, విష్ను, లక్ష్మీనారాయణ, హరిబాబు, మహిళలు, అవాజ్ కమిటీ జిల్లా నాయకులు ఎండీ.అంజద్, సీపీఎం నాయకులు రవినాయక్, వదూద్, పాల్గొన్నారు.


మిర్యాలగూడ : సీపీఎంకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న రంగారెడ్డి తనయుడు సుందర్

ఐదేళ్లు మీ కుటుంబ సభ్యుడిలా సేవ చేస్తా

● సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి

హాలియా : అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, వచ్చే ఐదేళ్లు మీ కుటుంబంలో ఒకడిగా ఉంటూ సేవ చేస్తానని నాగార్జున సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని అనుముల, మాధారిగూడెం, పేరూర్, ఆంజనేయతండా, వీర్లగడ్డతండా, కొత్రివేనిగూడెం, పంగవానికుంట తండా, కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు మేలు

కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. మాడుగులపల్లి మండలంలోని గజలాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రఘువీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా హాలియా మున్సిపాలిటీలోని 4వ వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల నర్సింహ, గజలాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగాని సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మండల నాయకులు పాల్గొన్నారు.


పెద్దవూర : ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జానారెడ్డి, అభ్యర్థి జైవీర్‌రెడ్డి

ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి

పెద్దవూర : అవినీతి సొమ్ముతో రాజ్యమేలుతూ అధికార మదంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ మూడోసారి ఓట్లకోసం వస్తున్న బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని చలకుర్తి, పెద్దవూర మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, తన కుమారుడు కుందూరు జైవీర్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు యాదగిరిగౌడ్, నాయకులు ఉపేందర్‌రెడ్డి, సువర్ణ, వెంకన్న, వెంకటయ్య, పద్మారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి ఆటో డ్రైవర్లు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్‌కాలనీలోగల ఆటో డ్రైవర్లు కౌన్సిలర్లు తిరుమలకొండ మోహన్‌రావు, ఈర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగ్యాంరంటీల ప్రచారం ప్రజల హృదయాల్లోకి వెళ్లందని తమగెలుపు ఖాయమైనట్లేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.రంగానాయక్, ఆటోయూనియన్ నాయకులు, కార్మికులు ఉన్నారు.


ఆటో డ్రైవర్లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జైవీర్‌రెడ్డి


హాలియా : కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న రఘువీర్‌రెడ్డి

కార్తీక మాస 'ద్వాదశి' పూజలు

త్రిపురారం : కార్తిక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం ద్వాదశి పర్వదినాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి లోకేష్ శర్మ ఆధ్వర్యంలో ఉసిరి చెట్టుకు మంగళ హారతులతో మహిళలు ప్రత్యేక పూజా కార్యమాలు నిర్వహించారు. అనంతరం అనుముల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది అయ్యప్ప, శివ, ఆంజనేయ స్వామి మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ పీబీ శ్రీనివాస్, ఎల్లయ్య స్వామి, సుధాకర్ రెడ్డి, చిలుముల శ్రీనివాస్, అనంత రెడ్డి, జానయ్య పాల్గొన్నారు.


త్రిపురారం : ఉసిరి చెట్టుకు హారతి ఇచ్చి పూజలు చేస్తున్న మహిళలు

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నర్సింహ, తదితరులు

దేవరకొండ : తెలంగాణ ప్రజలను ఎన్నికల్లో మరోసారి మోసం చేయడానికి వస్తున్న బీఆర్ఎస్, బీజేపీ లను ఓడించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) జిల్లా కన్వీనర్ దర్శనం నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పూర్తిగా విధ్వంసానికి గురైందన్నారు. అనంతరం టీపీజేఏసీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో భాస్కర్‌రెడ్డి, మాతంగి సురేష్, జీవన్, జున్ను ఇద్దయ్య పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే.. దేవరకొండ అభివృద్ధి కృషి

● బీజేపీ అభ్యర్థి లాలునాయక్

దేవరకొండ : అసెంబ్లీ ఎన్నికలలో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే దేవరకొండ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ దేవరకొండ అభ్యర్థి లాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని శేరిపల్లి, జేత్యతండా, పెద్దతండా, ముదిగొండ, కమలాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ ముఖ్యమంత్రి బీజేపీతోనే సాధ్యమన్నారు. స్థానికంగా ఉంటూ నియోజకవర్గ అభ్యున్నతికి పనిచేస్తానని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సుస్థిరపాలన సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెనమోని రాములు, ఏటి.కృష్ణ, అంకూరి నర్సింహా, దావా శ్రీను, నక్క వెంకటేశ్, పబ్బు సైదులు, అంజినాయక్, వినోద్‌రాథోడ్ పాల్గొన్నారు.

లాలు నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

డిండి : దేవరకొండ నియోజకవర్గంలో జనసేన బలపర్చిన బీజేపీ అభ్యర్థి లాలునాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు వానం నరేందర్‌రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని వీరబోయనపల్లి, శక్రుతండా, నగారాదుబ్బతండా, రత్నతండా, పడమటితండా, కుందేలుబాయితండాల్లో నిర్వహించిన గడప గడపకు ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మట్లాడారు. ఈ కర్యాక్రమంలో శ్రీకాంత్, వెంకటేష్, రమేష్, విజయ్, గెల్వయ్య, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.


పెద్దతండాలో ఓటు అభ్యర్థించి వృద్ధురాలి ఆశీర్వాదం తీసుకుంటున్న లాలునాయక్

అవినీతి ప్రభుత్వాలను గద్దెదించాలి

నిడమనూరు : కేంద్ర, రాష్ట్రంలో అవినీతిని పెంచి పోషించిన బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దెదించాలని సాగర్ అసెంబ్లీ సీపీఐ (మార్కిస్ట్ లెనినిస్ట్) రెడ్ స్టార్ అభ్యర్థి జక్కుల నర్సింహ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ కమిషన్ ప్రభుత్వాలుగా మారాయి అన్నారు. ప్రజలు ఆలోచించి తనకు ఓటు వేయాలని నర్సింహ ప్రజలను కోరారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

అడవిదేవులపల్లి : మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్‌తండలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే దేవరకొండ అభివృద్ధి

● దేవరకొండ అభ్యర్థి బాలునాయక్

దేవరకొండ, కొండమల్లేపల్లి, చందంపేట : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దేవరకొండ నియోజకవర్గం, పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ చిత్రం శ్రీవాణిప్రదీప్ దాదాపు 400మందితో బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే కొండమల్లేపల్లి ఉపసర్పంచ్ గంధం సురేశ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బాలునాయక్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. అలాగే చందంపేట మండలంలో పోలేపల్లి, మానావత్‌తండా, బిల్డింగ్‌తండా, బండమీది తండా, నేరెడుగొమ్ము మంలంలోని తిమ్మాపురం, నేరెడుగొమ్ము, పలుగుతండా, కేతేపల్లి, జోడుబాయితండా గ్రామాలల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్యేవేందర్, ఉన్నెంకటేశ్వర్లు, ముక్కమల వెంకటయ్య, బత్తుల అమర్, శిరందాసు కృష్ణయ్య మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, అందుగుల ముత్యాలు, చందూరు వెంకటేశ్వర్లు, నీలం శ్రీనివాస్, బొడిగె శంకర్‌గౌడ్, దుర్గయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.


బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న కౌన్సిలర్ శ్రీవాణిప్రదీప్

ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలి

మిర్యాలగూడ: అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలని నల్లగొండ జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో ఎన్నికల సామగ్రిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడకు రిజర్వ్‌తో కలిపి 328 కంట్రోల్ యూనిట్లు, 658 బ్యాలెట్ యూనిట్లు, 368 వీవీ ప్యాట్ల చొప్పున సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయన వెంట రిటర్నింగ్ అధికారి చెన్నయ్య ఉన్నారు.


ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ కర్ణన్

డార్విన్ సిద్ధాంతమే కీలకం


మాట్లాడుతున్న కస్తూరి ప్రభాకర్

మిర్యాలగూడ టౌన్ : మూఢ నమ్మకాలను విభేదించడంలో డార్విన్ సిద్ధాంతమే కీలకమని తెలంగాణ ఉద్యమనేత కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డార్విన్ జీవ పరిణామ దినోత్సవంలో భాగంగా నిర్వహించిన శాస్త్రీయ పరిజ్ఞానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. జీవం పుట్టుక ఏ విధంగా ఆవిర్భవించిందో జీవన పరిణమాల సిద్ధం తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, పాఠశాల ఇన్‌చార్జ్ సృజనలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.